## నేడు శివాజీ జయంతి ర్యాలీ

ఎల్బీనగర్, ఫిబ్రవరి 18: శివాజీ జయంతి సందర్భంగా చైతన్యపురిలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. ధర్మం కోసం యూత్ అనే సంస్థ ఆధ్వర్యంలో చైతన్యపురి శివాజీ చౌక్ నుంచి సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందని నిర్వాహకుడు రాజ్‌కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీలో యువకులు పాల్గొనాలని కోరారు.

## వివాహిత అదృశ్యం

వైష్ణవి (ఫైల్)

మన్సూరాబాద్, ఫిబ్రవరి 18: వివాహిత అదృశ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లా, లింగంపేట మండలం, జెండా గల్లీకి చెందిన బొల్లు రంజిత్, వైష్ణవి (23) రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం భార్యాభర్తలు ఇద్దరు నాగోల్, అజయ్‌నగర్ కాలనీలో నివాసముంటున్నారు. రంజిత్ ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. రంజిత్ రోజు మాదిరిగానే ఈనెల 16న ఉద్యోగ నిమిత్తం బయటకు వెళ్లాడు. సాయంత్రం ఇంటికి చేరుకున్న అతడికి భార్య వైష్ణవి కనిపించలేదు. ఆచూకీ కోసం బంధువులతో పాటు పరిసర ప్రాంతాల్లో వెతికిన జాడ తెలియరాలేదు. రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన వర్క్‌షాప్

హయత్‌నగర్, ఫిబ్రవరి 18 : మూడు రోజులపాటు హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చేతి పనులపై నిర్వహించిన వర్క్‌షాప్ మంగళవారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్ బాబు తెలిపారు. మహిళా సాధికారత సెల్, సాంస్కృతిక కమిటీ, పిడిలైట్ పరిశ్రమల సహకారంతో కళలు, చేతి పనులపై విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఆర్ట్ ఇన్‌స్ట్రక్టర్ కొండా కీర్తి విద్యార్థులకు వివిధ కళా రూపాలను బోధించారు. వర్క్‌షాప్‌లో భాగంగా విద్యార్థులు బోహో గ్లాస్ పెయింటింగ్ టై డై, ఫొటో ఫ్రేమ్‌లు, టీ కోస్టర్‌లను నేర్చుకున్నారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్ పూర్తిచేసిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. కళాశాలలో విద్యార్థులకు నైపుణ్యం ఆధారిత వర్క్‌షాప్ నిర్వహించినందుకు వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ చతుర్వేది, ఇతర మహిళా అధ్యాపక సభ్యులను అభినందించారు.

## పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలో ని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ తెలిపారు. ఎంసీఏ (రెండేళ్ల కోర్సు) మొదటి, మూడో సెమిస్టర్ మె యిన్, అన్ని సెమిస్టర్‌లో బ్యాక్లాగ్, బీఎస్ – ఎంఎస్ (కంప్యూటర్ సైన్స్ – ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం) మొదటి, మూడు, అయిదు, ఏడో సె మిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 11 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు.

# గులాబీమయం కందుకూరు

- ఆమనగల్ రైతు ధర్నాకు వెళ్లిన కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు
- దారిపొడువునా కేటీఆర్ ఫెక్సీలు, గులాబీ జెండాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

కందుకూరు ,ఫిబ్రవరి 18 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌కు కందుకూరులో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలో నిర్వహించిన రైతు ధర్నాకు వెళ్తుండగా కందుకూరు చేరుకోగానే ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పటాకులు కాల్చి గులాబీ పూల వర్షం కురిపించారు. ప్రధాన చౌరస్తాకు రాగానే గజమాలతో కేటీఆర్‌తో పాటు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించారు. వారిని మాట్లాడాలని నాయకులు కోరగా సమయాభావం వల్ల మాట్లాడలేక పోతున్నానని క్షమించాలంటూ కేటీఆర్ అనగా కాన్వాయ్ వెంట నాయకులు కార్యకర్తలు భారీగా వెళ్లగా హైదరాబాద్ శ్రీశైలం రహదారి గులాబీ మయమైంది. దారి పొడవునా కేటీఆర్ ఫెక్సీలు గులాబీ జెండాలు దర్శనమిచ్చాయి.

**దెబ్బడగూడ గేటు వద్ద జెండా ఆవిష్కరణ..**

కేటీఆర్ ఆమనగల్లు వెళుతుండగా మార్గమధ్యలో మండల పరిధిలోని దెబ్బడగూడ గేటు వద్ద ఆ గ్రామం మాజీ సర్పంచ్ దేరంగుల జంగయ్య కోరిక మేరకు కేటీఆర్ తన వాహనాన్ని ఆపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ వెంట ఉండాలని కోరారు. గులాబీ జెండా శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. టీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచి రెడ్డి కిషన్ రెడ్డి, మండలాధ్యక్షుడు మొన్న జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవర శెట్టి చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనరసింహారెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, సామ మహేందర్ రెడ్డి, డైరెక్టర్ ఆనంద్ ,మాజీ డైరెక్టర్లు సామ ప్రకాశ్‌రెడ్డి, దేవీలాల్ నాయక్, పారిజాతం, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్ రెడ్డి, ఆనెగోని దామోదర్ గౌడ్ , తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, బర్కం వెంకటేశ్, గుయ్యని సామయ్య, పొన్న అంజయ్య, మాజీ సర్పంచ్‌లు కాసుల రామకృష్ణారెడ్డి, మస్కు బాబు, గోవర్ధన్, నరేందర్ గౌడ్, శ్రీహరి, ఎర్రబెరు పుల్లారెడ్డి, రామకృష్ణ ప్రశాంత్ చారి, ఉమాకాంత్ రెడ్డి, రామకృష్ణ, ఉదయ్ , నరేందర్ ముదిరాజ్, రాయి చెట్టు యాదయ్య, దేరంగుల జంగయ్య, గోవర్ధన్ నాయక్, సురుసాని సుదర్శన్ రెడ్డి, కొండల్ రెడ్డి ,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కదిలిన బీఆర్ఎస్ నాయకులు..**

పహాడీషరీఫ్: మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఆమన్‌గల్ రైతు మహాధర్నాకు జలపల్లి నుంచి నాయకుడు యంజాల జనార్దన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అలవికాని హామీలను గుప్పించి అధికారం చేజిక్కగానే ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి రైతులను ఆగం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను సైతం విస్మరించి ప్రజలకు శరగోపం పెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉన్నాయని విమర్శించారు.

జై కేటీఆర్ అంటూ నినదిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మాజీ మంత్రి కేటీఆర్‌కు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న సోషల్ మీడియా కన్వీనర్ దీక్షిత్ రెడ్డి

దెబ్బడగూడ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్

## రేణుకా ఎల్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత


ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హయత్‌నగర్, ఫిబ్రవరి 18 : హయత్‌నగర్ మండల కార్యాలయంలో నూతనంగా పునర్నిర్మాణం చేసి అమ్మవారిని ప్రతిష్ఠించిన శ్రీశ్రీశ్రీ హయత్‌నగర్ రేణుకాఎల్లమ్మ తల్లిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భాస్కర్ సాగర్, జనరల్ సెక్రటరీ యానాల కృష్ణారెడ్డితో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్సీ కవిత అర్చన కార్యక్రమం చేశారు. అంతకుముందు హయత్‌నగర్‌లోని విజయవాడ జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హయత్‌నగర్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, గంగని నగేశ్ పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం చేయాలని వినతి

ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం మండల కార్యదర్శి బాలరాజ్

కందుకూరు, ఫిబ్రవరి 18: పేదలకు న్యాయం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాలరాజు కోరారు. ఇండ్ల స్థలాలకు సంబంధించిన సర్టిఫికెట్ దారులకు స్థలాలు చూపించాలని ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. గుడిసెల సంఘం అధ్యక్షుడు రాయి కంటి శేఖర్, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు సత్యం, రాములు యాదయ్య, జంగయ్య ,యాదమ్మ ,కవిత, పాముల అరుణ ,రాములు ,గంగమ్మ, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, ఫిబ్రవరి 18: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్ ఘాట్, చంపాపేట సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్ ఘాట్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.విజయనగర్ ఫీడర్ ప్రాంతంలో రెడ్డి కాలనీ, కృష్ణానగర్, ఎన్ఎస్ఆర్ కాలనీ, బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్, చంపాపేట తదితర ప్రాంతాల్లో ఉదయం 12 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్‌ను పిలిపివేస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా ఆస్మాన్ ఘడ్ పరిధిలో ఏసీపీ ఆఫీస్, ఆనంద నగర్, ఆర్య సమాజ్, చంచల్‌గూడ చావునీ, కుర్మగుడా, ఇస్మాయ బజార్, గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్, పూల తోట తదితర ఫీడర్ల పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

## టీచర్‌పై రాజకీయ కక్షసాధింపు అవివేకం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ పద్మానాయక్, సత్యం చారి

వనస్థలిపురం, ఫిబ్రవరి 18 : అభివృద్ధి చేతకాని కాంగ్రెస్ నాయకులు అరాచకాలకు, రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని హస్తినాపురం మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ నాయక్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అందోజు సత్యం చారిలు ధ్వజమెత్తారు. మంగళవారం జడ్పీ రోడ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారన్నారు. స్థానికంగా ఉన్న పాఠశాలలో మూడు మొక్కలు నాటామని తెలిపారు. ఇందులో అంతపెద్ద తప్పేముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేత మధుయాష్కి పీఏ, కార్పొరేటర్ సుజాత నాయక్ పీఏలు విద్యా శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి ఇన్‌చార్జి హెడ్ మాస్టర్ రజితను సస్పెండ్ చేయించారని ఆరోపించారు. పాఠశాలలోకి అక్రమంగా చొరబడ్డారని బీఆర్ఎస్ నాయకులపై కేసు పెట్టాలని టీచర్‌పై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. అందుకు ఆమె నిరాకరించడంతో సస్పెండ్ చేయించారన్నారు. అభివృద్ధి చేయడం చేతకాక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి చర్యలకు దిగుతున్నారన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మంజూరు చేయించిన నిధులకు స్థానిక కార్పొరేటర్ పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు. కనీసం ప్రొటోకాల్ పాటించడం లేదన్నారు. ఇలాంటి చర్యలు మానుకోకుంటే ప్రతి చోట కార్పొరేటర్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు. వసూళ్లకు ఇచ్చే ప్రాధాన్యతను తగ్గించి, అభివృద్ధిపై దృష్టిపెట్టాలని హితవు పలికారు. టీచర్ రజితను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకుల కుట్రలను ఎల్బీనగర్ ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు రమావత్ శ్రీను నాయక్, రఘుమారెడ్డి, విష్ణుగౌడ్, నిర్మల, భిక్షపతి, మహ్మద్ సయీ ద్ పాషా, సంగిపేట్ నరేశ్, రాజు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన చేయాలి

మధుయాష్కి గౌడ్ ను కలిసిన మాలల ఐక్యవేదిక అధ్యక్షుడు బేర బాలకిషన్, తదితరులు

బడంగ్‌పేట, ఫిబ్రవరి 18: బీజేపీకి మాలలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బాలకిషన్ హెచ్చరించారు. మంగళవారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మధు యాష్కి గౌడ్‌ను తెలంగాణ మాలల ఐక్య వేదిక అధ్యక్షుడు బేర బాలకిషన్, మాల సంఘాల చైర్మన్ రాంచందర్, నర్సింగ్‌రావు, కిషన్, రామకృష్ణ బృందంగా కలిసి ఎస్సీ వర్గీకరణతో మాల ఉపకులాలు పూర్తిగా నష్ట పోతాయని వినతి పత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ఎస్సీలకు 18% శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఎస్సీలలో అత్యంత వెనుక బడిన బ్యాగరి కాటికాపరి, నేతకాని ఉప కులాలకు మూడు శాతం అదనంగా రిజర్వేషన్లు కేటాయించాలని తెలిపారు. రాజ్యాంగానికి లోబడి వర్గీకరణ చేయవలసిన అవసరం ఉందన్నారు. బీజేపీ చేస్తున్న కుట్రలో మందకృష్ణ మాదిగ చిక్కుకున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణను పెంచడానికి పోరాటం చేయాలి తప్ప ఎస్సీలలో చీలిక తీసుకొచ్చి ఐక్యతకు విఘాతం కలిగించారని ఆరోపించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా వర్గీకరణ ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. మాల ప్రజా ప్రతినిధులు, మాల మేధావులందరూ ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. మనువాద పార్టీ అయిన బీజేపీ రాజ్యాంగాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుంటే వారికి ఎలా మద్దతు ఇస్తారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పైన అనేక అనుమానాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు.

## ఫ్లెక్సీలను చించి వేయడంపై ఆందోళన

బడంగ్‌పేట, ఫిబ్రవరి 18: తుక్కుగూడ మహేశ్వరంలో బీఆర్ఎస్ ఫ్లెక్సీలను చించి వేయడంపై బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆందోళనకు దిగారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, ఆమనగల్ లో జరిగే రైతు ధర్నాకు సంబంధించిన ఫ్లెక్సీలను చించి వేయడం, మున్సిపల్ అధికారులు వాటిని తొలగించడంపై బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల కాలంలో ఏ పార్టీ ఫ్లెక్సీలను చించి వేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలు చించివేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో రవి నాయక్, సల్మాన్ రాజు, రాజు నాయక్ ఉన్నారు.

## కుల గణన రీసర్వేలో పాల్గొనండి


ఆర్కేపురంలో కులగణన రీసర్వేను పరిశీలించిన రాపోలు జయప్రకాశ్

ఆర్కేపురం, ఫిబ్రవరి 18 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనలో పలు ఆరోపణలు వచ్చినందున తిరిగి రీ సర్వే చేపట్టినందున రాపోలు జయప్రకాశ్ మంగళవారం ఆర్కేపురం డివిజన్‌లో పలు కాలనీలలో పర్యటించి కులగణనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణనలో పాల్గొనని వారిని కలిసి ప్రభుత్వం రీ సర్వే చేపట్టినందున గతంలో నమోదు చేసుకొని వారు ఈ సారి తప్పనిసరిగా తమ పేర్లను కులాల వారీగా నమోదు చేసుకోవాలని సూచించారు. కుల గణన సర్వేను సమగ్రంగా చేయించేందుకు బీసీ కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. అధికారులు ఇప్పటికైనా ప్రతి ఇంటికి వెళ్లి సర్వేలో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పున్న గణేశ్‌నేత, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు బండి మధుసూదన్‌రావు, గట్ల రవీంద్ర, తల్లాటి రమేశ్‌నేత, శివ, ధన్‌రాజ్‌గౌడ్, గుండా నరసయ్య, జగన్నాథం, చంద్రమౌళి, దుర్గాప్రసాద్, ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలం

బడంగ్ పేట, ఫిబ్రవరి 18: బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివ సాయి నగర్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని బడంగ్‌పేట బీజేపీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, వీర కర్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు హాజరై మాట్లాడుతూ బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉన్న సమస్యలు మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నాయన్నారు. ప్రజలు ఇంటి పన్నులు అధికంగా చెల్లిస్తున్న సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదని ఆయన మండిపడ్డారు. కేంద్రం నుంచి నిధులు ఇస్తున్నప్పటికీ నిధులు ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో చర్చలకు సిద్ధంగా ఉన్నామని ఆయన సవాల్ విసిరారు. చాలా కాలనీలలో డ్రైనేజీ సమస్యలు ఉన్న, నీటి సమస్య ఉన్న పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. అధికారులు ఇప్పటికైనా కండ్లు తెరిచి కాలనీలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాలనీలో ఉన్న ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శంకర్ రెడ్డి, చెరుకుపల్లి వెంకటరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నిమ్మల శ్రీకాంత్, గౌర శ్రీను, నడికుడ యాదగిరి, ఏనుగు రామ్ రెడ్డి, చిత్రం శ్రీను, లక్ష్మణ్, మహేందర్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, ఇంద్రసేన, శంకర్ తదితరులు ఉన్నారు.

## నూతన నియామకం

ఆర్కే పురం, ఫిబ్రవరి 18 : వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఎల్బీనగర్ అధ్యక్షుడిగా కొత్త రవి గుప్తా నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి గా మంచి కంటి రమేశ్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాగభూషణం గుప్తా, గౌరవ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ,ప్రధాన కార్యదర్శి తేలుకుంట్ల అశోక్ కుమార్ గుప్తా, కోశాధికారి ఉప్పల నగేశ్‌గుప్తా ముఖ్య సలహాదారుల సమక్షంలోఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, నాగరాజు, పురుషోత్తం, ప్రవీణ్ , సత్యం, రవీందర్ ,అంజయ్య, కేతవరపు రమణ, చిలువేరు శేఖర్,కాసం చంద్రశేఖర్, ఉడుత శ్రీనివాస్,ఉప్పల విజయ్ ఉప్పల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి సమస్యలు పరిష్కరిస్తా

పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 18: శివారు కాలనీలలో నెలకొన్న మురుగునీటి సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధి కొలను శివారెడ్డి కాలనీలో రూ. 8.50 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాడా లేదా అనేది ప్రజలు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కొలను నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాలాలో వ్యర్థాలు తొలగించాలి

సైదాబాద్ ఫిబ్రవరి 18: సైదాబాద్ డివిజన్ పరిధిలోని శంకేశ్వర్ బజార్ నాలాను మంగళవారం స్థానిక కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలాలో ఉన్న వ్యర్థాలను తొలగించడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా నాలాలో ఆధునీకరణ కోసం ప్రణాళికలను సిద్ధం చేయాల్సిందిగా జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

సైదాబాద్ ఫిబ్రవరి 18: వాహనదారులు సైరన్లు, బ్లాక్ ఫిల్మ్‌లు వాడవద్దని ట్రాఫిక్ డీసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సంతోష్ నగర్ లో వాహనాల స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంతోష్‌నగర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలోని సాయిబాబా టెంపుల్ డీఎంఆర్ఎల్ రోడ్డు దగ్గర ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. బహుళ టోన్ల హారన్లు సైరన్లు, బ్లాక్ ఫిల్మ్‌లను తొలగించి, ఉల్లంఘించిన 30 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ డ్రైవ్‌లో సంతోష్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహ నాయక్, ఎస్ఐలు సత్యనారాయణ, వెంకటప్ప, సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువతి మృతి

పహాడీ షరీఫ్ ఫిబ్రవరి 18: బట్టలు ఉతుకుతుండగా యువతి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. షాహిన్‌గర్‌కు చెందిన ఫాతిమా (16) మంగళవారం మధ్యాహ్న సమయంలో వాషింగ్‌మిషన్ లో బట్టలు ఉతకడానికి సమాయత్తమైంది. వాషింగ్ మిషన్లో బట్టలు వేసి నీళ్లు పట్టింది. వాషింగ్‌మిషన్ కి సరఫరా చేసే విద్యుత్ వైర్లు తెగిపోయి ఉన్న విషయాన్ని గమనించని ఫాతిమా స్విచ్ బోర్డ్ వద్ద వాషింగ్ మిషన్ రన్ చేయడానికి స్విచ్‌ఆన్ చేసింది. అప్పటికే విద్యుత్ వైర్లు నీళ్లు తడిసి ఉన్న నేలపై పడి విద్యుత్‌ను కలిగి ఉన్నాయి. ఫాతిమా వాటిని గమనించకుండా తన పనులను కొనసాగించడానికి ముందుకదలగా వెంటనే విద్యుదాఘాతానికి గురైన ఫాతిమా అక్కడకిక్కడే కుప్పకూలిపోయింది. ఫాతిమాను గమనించిన కుటుంబ సభ్యులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి గాయపడిన బాధితురాలని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఫాతిమా